ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 03 | సోమవారం 06-01-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## ఏపీ, తెలంగాణ కలిసి
# ప్రపంచంతో పోటీపడాలి
### సమస్యలుంటే చర్చించుకుని పరిష్కరించుకుందాం

**- సింగిల్ విండోలో అనుమతులిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి - ప్రపంచ తెలుగు సమాఖ్య ముగింపు సభలకు హాజరు**



**హైదరాబాద్ సిటీ, జనవరి 5:** తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు పోటీ అని చాలామంది అంటుంటారని, కానీ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆ దిశగా ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ, తెలం గాణ పోటీ పడే కన్నా.. రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి పథం వైపు నడిస్తే కచ్చితంగా ప్రపంచంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రాలుగా రాణిస్తాయని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏమైనా సమస్యలున్నా.. చర్చించుకుని పరిష్కరించుకుందామని అన్నారు. దేశాల మధ్య యుద్ధాలు తలెత్తినప్పుడు కూడా చర్చల ద్వారా పరిష్కారమైన సందర్భాలున్నాయని, రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించుకోడానికి ఆ విధంగా ఆలోచన చేయలేమా! అని వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల ముగింపు ఉత్సవానికి సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత నార్నే విజయలక్ష్మి సంపాదకత్వంలో వెలువడిన "తెలుగుదనం- తెలుగు ధనం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ సినీనటులు జయప్రద, జయసుధ, మురళీమోహన్, సాయికుమార్, నిర్మాత అశ్వినీదత్ తదితరులను సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దివంగత నేత నందమూరి తారకరామారావు చేతులమీదుగా 30 ఏళ్ల కిందట ప్రారంభమైన ఈ సంస్థ 12వ ద్వైవార్షికో త్సవంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. "ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి జనాభా 18కోట్ల మంది పైచిలుకు అని ఒక అంచనా. అయినా జాతీయ రాజకీయాలపై తెలుగువాళ్లం ప్రభావం చూపలేకపో తున్నాం"అని రేవంత్ అన్నారు. గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నర్సింహారావు, ఎన్టీ రామారావు జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారని, ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ప్రభావం చూపించారని గుర్తు చేశారు. రెండు, మూడు తరాలకు మధ్య.. చంద్రబాబు, వైఎసఆర్ ప్రభావం చూపించినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లిం దన్నారు. అయితే ఐటీ, ఫార్మా రంగాల్లో తెలుగువారు ఎందరో అత్యున్నత స్థాయిల్లో రాణిస్తున్నారని తెలిపారు. దేశంలో 35 శాతం ఔషధాలు (బల్క్ డ్రగ్స్) హైదరాబాద్‌లోని తెలుగువారి కంపెనీల నుంచి ఉత్పత్తి అవుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నా నన్నారు. నాడు ప్రధాని రాజీవ్‌గాంధీ ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి, సాంకేతిక రంగంలో దూసుకెళ్లగలిగేందుకు అవసరమైన పునాదులు నిర్మించారని చెప్పారు.

## గిరిజన, ఆదివాసీలు
# చైతన్యంకావాలి

**కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ**



**నాగార్జునసాగర్, జనవరి 5 :** గిరిజన, ఆదివాసీలు చైతన్యం కావాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీ విజయ విహార్ అతిథి గృహంలో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించే అఖిల భారత గిరిజన ఆదివాసీల కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులను టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ కొప్పుల రాజు, ఎంపీలు బలరాం నాయక్, రఘువీర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గిరిజన ఆదివాసీల అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు, వారిని చైతన్యపరచడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. సాగర్‌లో వారం రోజులపాటు జరిగే శిక్షణ పొందిన నేతలు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో గిరిజన ఆదివాసీలకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజన, ఆదివాసీలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత ఉద్యోగాలు పొందాలన్నారు. బౌద్ధమతానికి నిలయంగా ఉన్న సాగర్‌లో ఇలాంటి శిక్షణా తరగతులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. దేశంలో గిరిజనులు, ఆదివాసీలకోసం కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. దేశంలో ఉన్న విలువైన సంపదను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంపన్న వర్గాలకు కట్టబెట్టాలని చూస్తోందని, అలాంటి ప్రయత్నం జరగకుండా వ్యతిరేకించే శక్తి ఒక్క రాహూల్ గాంధీకే ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ఏర్పాటులో గిరిజన ఆదివాసీల పాత్ర కీలకమైందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే
# మోసం..దగా

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




**హైద్రాబాద్, జనవరి 5** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే అని విమర్శించారు. ఈ ద్రోహాన్ని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించరని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశం లో కేటీఆర్ మాట్లాడుతూ.. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపో తుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు.

డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు. ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న.. ఇదే కాంగ్రెస్ తీరు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ నుంచి రాహుల్ దాకా రైతులకు చెప్పిందేంటి? చేసిందేంటి అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా అని నిలదీశారు. దీనికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో రేరవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలని అన్నారు. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. మ్యానిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనం దుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు లెంపలేసుకోవాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలన్నారు.

## సీఎంఆర్ బాలికల హాస్టల్
# ఘటనలో ఇద్దరి అరెస్టు

**హాస్టల్‌లోని వంట మనుషులే నిందితులు**

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఇద్దరు వార్డెన్లపైనా కేసు**




**మేడ్చల్ టౌన్, జనవరి 5:** సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల బాలికల హాస్టల్ వాష్‌రూమ్‌లో వీడియోలు తీసిన ఘటనలో ఇద్దరు యువకులను మేడ్చల్ పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం వారిని రిమాండ్‌కు తరలించారు. అలాగే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరించిన కళాశాల చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపాల్‌తో పాటు ఇద్దరు వార్డెన్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ఆదివారం వివరాలు వెల్లడించారు. హాస్టల్ బాత్రూమ్ వెంటిలేటర్ నుంచి తమను వీడియోలు తీసే ప్రయత్నం చేశారంటూ గత బుధవారం రాత్రి విద్యార్థినులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు అక్కడ వంట మనుషులుగా పని చేస్తున్న నందకిషోర్ కుమార్ (20), గోవింద్ కుమార్ (20)ను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టగా.. వారిద్దరూ నేరాన్ని అంగీకరించారు. గతంలోనూ విద్యార్థినుల పట్ల నిందితులు అసభ్యంగా ప్రవర్తించేవారని డీసీపీ తెలిపారు. నిందితుల విశ్రాంతిగది.. హాస్టల్ బాత్రూమ్‌కు సమీపంలో ఉండడంతో వెంటిలేటర్ ద్వారా విద్యార్థినులను చూసేందుకు ప్రయత్నించారని తెలిపారు. బాత్రూమ్‌లో ఎవరో తొంగి చూస్తున్నారని, వీడియోలు తీస్తున్నట్టు అనుమానం ఉంద ని వార్డెన్లకు విద్యార్థినులు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోగా, నిందితులను కాపాడే ప్రయత్నం చేశారని పేర్కొన్నా రు. ఈ వ్యవహారం బయటికి పొక్కకుండాకళాశాల యా జమాన్యం తీవ్ర ప్రయత్నాలు చేసిందని చెప్పారు. బాలిక వసతి గృహాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించలేదని, భద్రత నియమాలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. హాస్టల్‌లో పని చేసే యువకులను అక్కడే ఉండటానికి అనుమతివ్వడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు. ఈ మేరకు కళాశాల చైర్మన్ చామకూ ర గోపాల్ రెడ్డి, డైరెక్టర్ జగ్గారెడ్డితో పాటు వార్డెన్లు ప్రీతిరెడ్డి, కేవీ.ధనలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ అనంత నారాయణ పైనా కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. విద్యార్థినుల భద్రత విషయంలో కళాశాల యాజమాన్యాలు, హాస్టళ్ల నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. కళాశాలలు, హాస్టళ్లలో ఎవరైనా వేధిస్తే విద్యార్థినులు నేరుగా పోలీసులను సంప్రదించాలని కోరారు.

## ఫార్ములా-ఈ కేసులో..
# నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్!

**రేపు విచారణకు రావాల్సిందిగా ఈడీ సమన్లు**

**హైదరాబాద్, జనవరి 5:** ఫార్ములా-ఈ కారు రే సు కేసుకు సంబంధించి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సోమవారం మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించనుంది. ఈ నెల 6న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలంటూ ఏసీబీ అధికారులు ఇప్పటికే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. న్యాయ నిపుణుల సూచన మేరకు ఈ కేసులో విచారణకు హాజరవుతానని కేటీఆర్ కూడా శనివారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో తెలిపారు. మరోవైపు తనపై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ కేటీఆర్ హైకోర్టును ఆశ్ర యించారు. ఈ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. తీర్పు ప్రకటించే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దని పేర్కొంది. అయితే విచారణ కొనసాగించవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌ను విచారణకు రావాల్సిందిగా ఏసీబీ నోటీసులిచ్చింది. దీంతో సోమవారం జరగనున్న పరిణామాలపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఇదే కేసులో ఈ నెల 7న విచారణకు రావాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేటీఆర్‌కు సమన్లు జారీ చేసింది. కాగా, ఈ కేసులో సహనిందితులుగా ఉన్న బీఎల్ఎన్ రెడ్డి, అరవిందకుమార్‌లనూ ఈ నెల 2, 3వ తేదీల్లోనే విచారణకు రావాలని ఈడీ సమన్లు జారీ చేయగా.. వారిద్దరు కొంత సమయం కావాలని రాతపూర్వకంగా కోరారు. దీంతో వారికి ఈడీ అధికారులు వారం రోజుల వ్యవధి ఇచ్చారు.

## చలి.. అసలు
# 'తగ్గేదేలే'

**అర్లీలో 5.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు**

**రాష్ట్రవ్యాప్తంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**



**హైదరాబాద్, ఆసిఫాబాద్, జనవరి 5:** రాష్ట్రంలో అసలు 'తగ్గేదేలే' అన్నట్లు చలి విజృంభిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు బాగా పడిపోతున్నాయి. ఈ సీజన్‌లోనే అత్యల్పంగా శనివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా అర్లీ (టీ)లో 5.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదవగా, తిర్యాణి మండలంలోని గిన్నెధరి గ్రామంలో 6.1 డిగ్రీలు, తిర్యాణిలో 7.3 డిగ్రీలు, వాంకిడి, కెరమెరిలో 7.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలితీవ్రత ఒక్కసారిగా పెరగడంతో జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.1 డిగ్రీలు నమోదవగా, అల్గోల్‌లో 7.7, మల్‌చెల్మలో 9.5, మొగుడంపల్లిలో 9.8, సత్వార్‌లో 9.8, న్యాల్‌కల్‌లో 6.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని చిప్పల్‌తుర్తిలో 10.7, నర్సాపూర్‌లో 11.1, సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూమ్‌పల్లి 10.9, కొండపాక 11.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు రాష్ట్రంలో రాబోయే మూడు రోజులలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల మేర తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే ఐదు రోజుల పాటు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని, ఆదిలాబాద్ జిల్లాలో వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**తొలి సమయం దంతాలపల్లి జనవరి 5**

దంతాలపల్లి మండలం బీరి శెట్టి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు నాయక్ సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయటం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో, ప్రతి గల్లీకి మురుగునీరు లేకుండా పరిశుభ్రత కోసం విడతల వారిగా ప్రతి వాడికి సిసి రోడ్లు పోయటం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుద్ధ్యనికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్మినేని సతీష్, పొన్నేటి బాలాజీ, మండల యూత్ అధ్యక్షులు సంపట సురేష్ గౌడ్, జెట్టి అజయ్, గామ పార్టీల అధ్యక్షులు లింగమూర్తి, బిచ్చు నాయక్, బానోతు రమేష్, ధరావత్ జగన్, మొగలగాని జనార్ధన్, సురేందర్, వీరస్వామి, వెంకన్న, వెంకటరెడ్డి, సాగర్ రెడ్డి ,రమేష్ రెడ్డి, రాజేందర్, జీవన్, భరత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తకు పరామర్శ

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం కొడకండ్ల జనవరి 5**

కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి మరియు రామేశ్వరం గ్రామ పార్టీ అధ్యక్షుడు కిషన్ తల్లి అనారోగ్యంతో రాయపర్తి మండలం ఏకే తండ మాజీ సర్పంచ్ అనారోగ్యంతో హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పినాకిల్ హాస్పిటల్ కి వెళ్లి వారి ఆరోగ్య విషయాలను వైద్యులతో సంపాదించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు

## రోడ్డు వెడల్పు స్థల దాతకు సన్మానం

**తొలి సమయం దంతాలపల్లి జనవరి 5**



దంతాలపల్లి మండలం బీరి శెట్టి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు నాయక్ సిసి రోడ్డు వెడల్పుకు స్థల దాత సూరబోయిన వెంకన్న సాలువాతో సన్మానం చేయటం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ప్రోగ్రాం ద్వారా చేపట్టిన సిసి రోడ్డు వెడల్పు చేయుటకు సూరబోయిన వెంకన్న తండ్రి అవిలయ్య గారు స్థలము ఇవ్వడం జరిగినది. ప్రతి వ్యక్తి తనకు తోచిన విధంగా ప్రజలకు అవసరమయ్యే ఉదార స్వభావం కలిగి ఉండాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్మినేని సతీష్, పొన్నేటి బాలాజీ, మండల యూత్ అధ్యక్షులు సంపట సురేష్ గౌడ్, జెట్టి అజయ్, గామ పార్టీల అధ్యక్షులు లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనతో 10వ వార్డ్ సంబురాలు



**తొలి సమయం. ఇల్లందు జనవరి 5**

నెహ్రూ బస్తి ప్రజలు కార్పోరేషన్ ఏర్పాటులో కీలక భూమిక పోషించి, అహర్నిశలు కృషిచేసిన కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనస భ్యులు కూనంనేని సాంబశివరావు ఆయన అడుగుజాడల్లో పనిచేస్తున్న భద్రాద్రి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రివర్గ తీర్మానం చేసి ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావు భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ కు 10 వ వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు రామవరం ప్రజల తరపున ప్ర ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ, న్యాయవాది మునగడప వెంకటేశ్వర్లు ,వార్డు పెద్దలు గాయత్రి వేణుగోపాల్, మాణిక్యమని ,బత్తుల పద్మ, సుమిత్ర దేవి ,మాంకాలమ్మ, మనీ ,రాజమల్లన్న ,దయాకర్ అన్న ,ఓం నారాయణ, కుమార్ ,విజయ్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

# హైందవ ధర్మమే భారతీయ ధర్మం

### తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మెర లక్ష్మీనరసింహారావు

**తొలి సమయం తొర్రూరు జనవరి 5**

తొర్రూరులో ఈరోజు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమావేశం ఉద్దేశించి మాట్లాడిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు ఆదరణీయమైన ఆచరణీయమైన హైందవ సంస్కృతి సంప్రదాయములు సర్వదా ప్రశంసనీయమని విశ్వమానవ సేవకు స్ఫూర్తిదాయకమని భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించే ప్రక్రియ మన హిందూ ధర్మంలో ఉన్నదని తెలిపినారు మహబూబాబాద్ జిల్లా బ్రాహ్మణ సేవా సంఘసమాఖ్య నూతన కార్యవర్గసమావేశంలో వారు మాట్లాడినారు తొర్రురులో జరిగిన ఈకార్యక్ర మంలో ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ కోశాధికారి కొండపల్లికేశవరావు మాట్లాడుతూ సమాజాసేవలో బ్రాహ్మణ సంఘం



బాధ్యతవహిస్తున్నదని సంఘ సభ్యులు సమైక్యత కలిగి ఉండాలని ఈ నెల 12వ తేదీ న రాష్ట్ర స్థాయి కాబినెట్ సమావేశం మహబూబాబాద్ లో జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ పరిచయమ్ జరిగింది మహబూబాబాద్ జిల్లా బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షులు గా రంగవజ్జల సుధాకర శాస్త్రి ప్రధాన కార్యదర్శి గా దుర్గరాజునరసింహారావు కోశాధికారిగా కాచవల్ శ్యామ్ సుందర శర్మ ఉపాధ్యక్షులు గా వెన్నప్ప శ్రీనివాస శర్మ డాక్టర్ తమ్మెర రామారావు మరియు ఇతర కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మెరమాణికుమార్ ఎడునూతుల ప్రవీణ్ దుర్గారాజు రాజశేఖర్ బి సంపత్ కుమారచార్యులు అలాగే సంఘ సలహాదారులు తమ్మెర విశ్వశ్వర్ రావు తమ్మెరవీరభద్రరావు గారలు పాల్గొన్నారు

# సిపిఐ పటిష్టతతో కష్టజీవుల బతుకులు బాగుపడుతాయి

**తొలిసమయం ఇల్లందు జనవరి 5:** సిపిఐ పటిష్టతతోనే కష్టజీవుల బతుకులు బాగుపడతాయని, పార్టీలో చేరాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ వనపర్తి పట్టణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పానగల్ మండలం కేతేపల్లికి చెందిన 94 ఏళ్ల సిపిఐ వృద్ధనేత పి.కిష్టయ్య భగత్ సింగ్ నగర్ లో ప్రారంభించారు. జయమ్మకు పార్టీ సభ్యత్వం అందించి రుసుము సేకరించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జె రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించి 100 ఏళ్ళు అవుతుందన్నారు. అధికారంలోకి రాకపోయినా ప్రజల పక్షాన ఎర్రజెండా పోరాటం వల్లే సజీవంగా ఉందన్నారు. రైతులకు రుణమాఫీ, పేదలకు భూముల పంపిణీ, నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు సిపిఐ పోరాట ఫలితంగానే లభించాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు కనీస వేతనం, వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కోసం పోరాడుతోందన్నారు. సిపిఐ పోరాటంతోనే కూలీలకు ఉపాధి హామీ పథకం తెచ్చారన్నారు. ప్రజా పాలనలో స్వీకరించిన కొన్ని పోయినట్లు ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తేలిందని, సర్వేలో వారిని పరిగణలోకి



తీసుకోవాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కోసం ఢిల్లీలో పంజాబ్ రైతుల చేస్తున్న పోరాటానికి మద్దతు పలికారు. కార్మికులు కర్షకులు కూలీలు, ఉద్యోగులు మహిళలు సిపిఐ సభ్యత్వం స్వీకరించి సమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు.వృద్ధ నేత కిష్టయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, నాయకులు లక్ష్మీనారాయణ, చిన్న కురుమన్న, జయమ్మ, శిరీష, జ్యోతి, రవి తదితరులు పాల్గొన్నారు.

# నియంత పాలన నుండి ప్రజా స్వామ్యపాలన

### - కాంగ్రెస్ పాలనలో వెలుగుల వరంగల్ గా అభివృద్ధి - వరంగల్ ఎంపికాడియం కావ్య




**తొలి సమయం వరంగల్ డిసెంబర్ 5:**

నియంత పాలననుండి ప్రజా స్వామ్య పాలన నడుస్తోందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. జిల్లా మోగిలిచెర్ల లో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు వరంగల్ జిల్లాకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యగారు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం, వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మొగిలిచర్లలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో వెలుగుల వరంగల్ గా అభివృద్ధి జరుగుతోంది అన్నారు. నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే ల సహకారంతో వరంగల్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్ వెలుగుల వరంగల్ అభివృద్ధి చెందబోతోందని వరంగల్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు అన్నారు . అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యేలు పోటీపడి పనిచేస్తున్నా రన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల సహకారంతో వరంగల్లో అనేక అభి వృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా అభివృ ద్ధికి 6 వేల కోట్లు కేటాయించారని అన్నారు. వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్, భూగర్భ డ్రైనేజీ, మామునూరు ఎయిర్ పోర్టు, కాజీపేట జంక్షన్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనులు వెగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పదేళ్ల తరువాత మళ్ళీ కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాబోతు న్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్ మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు.





## కరాటే పోటీల్లో కాంస్య పథకం సాధించిన మహర్షి విద్యార్థిని భూక్యా సౌమ్య భార్గవి

**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 5:**

సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మహర్షి విద్యార్థిని భూక్య సౌమ్య భార్గవి కాంస్య పథకము నగదు బహుమతిని గెలిచారు. హైదరాబాద్ యూసుఫ్ గూడా లో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో చీఫ్ మినిస్టర్ కప్ కప్పు 2024 కరాటే రాష్ట్రస్థాయి పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది విద్యాలయ సీబీఎస్సీ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న బాలు తండా హరిదాస్ తండా రాజోలు తండా కురవి మండలానికి చెందిన భూక్య సౌమ్య భార్గవి అండరు కరాటే రాష్ట్ర స్థాయి 54 కిలోల విభాగంలో తృతీయ స్థానంలో కాశ్య పథకం బ్రాంచ్ మెడల్ తో పాటు నగదు బహుమతిని సాధించారు రాష్ట్రస్థాయి కాంస్య పథకం విజయం సాధించడానికి విశేషంగా విచ్చేసిన మహర్షి విద్యాలయ కరాటే కోచ్ మరియు కరాటే అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ ఏం డి అమీర్ భాష హర్షి విద్యాలయ కరస్పాండెంట్ ఎం సుధాకర్ రెడ్డి మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ కు విజయం సాధించిన భార్గవి తల్లిదండ్రులు ప్రొఫెషనల్ మల్టీపర్పస్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్ ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత స్వర్ణలత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం రాష్ట్రస్థాయి పథకం మరియు గతంలో జాతీయ కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన కరాటే క్రీడాకారుని భూక్య సౌమ్య భార్గవికి స్థానిక మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు కోరిక బలరాం నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్పు డాక్టర్ జాటోత్ రాం చంద్రునాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డ మహర్షి విద్యాలయ స్కూల్ యాజమాన్యం భూక్య నా భార్గవి కి అభినందనలు తెలిపారు మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101